పాల డబ్బులు ఎప్పుడిస్తారు?

- విజయ డెయిరీ ఎదుట పాడిరైతుల ధర్నా
- 50 రోజులైనా చెల్లించని యాజమాన్యం

హనుమకొండ లోని విజయ డెయిరీ ఎదుట ధర్నా చేస్తున్న పాడిరైతులు

హనుమకొండ చౌరస్తా, మే 9: విజయ డెయిరీ యాజమాన్యం 50 రోజులుగా పాల బిల్లులు చెల్లించడం లేదని పాడిరైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ మేరకు గురువారం హనుమకొండలోని విజయ డెయిరీ డీడీ కార్యాలయం ఎదుట విజయ కాకతీయ పాడిరైతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ కాకతీయ పాడిరైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇరుకు దేవేందర్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయ డెయిరీకి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లిలో 10 వేల మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 5 వేల మంది 10 వేల నుంచి 15 వేల లీటర్ల పాలు పోస్తున్నారని తెలిపారు. వారికి ప్రతి 15 రోజులకోసారి చెల్లించాల్సిన బిల్లులను 50 రోజులు గడిచినా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏప్రిల్ నుంచి లీటర్‌కు రూ.5 చొప్పున అదనపు ప్రోత్సాహం ఇస్తానని చెప్పి ఇప్పటివరకు చెల్లించలేదని మండిపడ్డారు. సబ్సిడీ ఇన్‌పుట్స్ ఇవ్వడం లేదని, లీటర్‌కు రూ.5 అదనపు ప్రోత్సాహం వెంటనే ఇప్పించాలని, గతంలో ఉన్న అదనపు రూ.4 ప్రోత్సాహాన్ని కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నర్సంపేట, తొర్రూరు బీఎంసీయూ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రటరీ రాసాల సమ్మయ్య, సొసైటీ ప్రెసిడెంట్లు కే భిక్షపతి, ఎం సుధాకర్‌రావు, ప్రభాకర్, ఎం పూర్ణచందర్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమం

- అసమానతలను రూపుమాపాల్సిన బాధ్యత పాలకులదే
- కొత్త పార్లమెంట్‌కు బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి
- రాజ్యాంగం రద్దు చర్చ వెనుక కార్పొరేట్, పెట్టుబడివర్గాల హస్తం
- ఎస్సీ, ఎస్టీ జాతీయ మేధావుల ఫోరమ్

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ) : రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు అతి త్వరలో దేశవ్యాప్తంగా ఉద్యమం నిర్వహించనున్నట్టు నేషనల్ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఫర్ ఎస్సీ, ఎస్టీ తెలిపింది. భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, అట్టడుగువర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను క్రమపద్ధతిలో నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కార్పొరేట్, పెట్టుబడి, దోపిడీ వర్గాలు వెనకుండి ఈ చర్చను నడిపిస్తున్నాయని పేర్కొన్నది. 'సేవ్ కాన్స్టిట్యూషన్ సేవ్ రిజర్వేషన్స్' పేరుతో గురువారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజా హోటల్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రొఫెసర్ ఖాసీం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో అసమానతలు రూపుమాపడం చేతగాని పాలకులు బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని రద్దు చేస్తామనడం సిగ్గుచేటని మండిపడ్డారు. మనువాదాన్ని వ్యాప్తిచేసే ఆర్ఎస్ఎస్, బీజేపీ రాజ్యాంగాన్ని శాశ్వతంగా రద్దు చేసేందుకు కుయుక్తులు పన్నుతున్నాయని పేర్కొన్నారు.

పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలి

నూతన పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని ఈ సందర్భంగా వక్తలు డిమాండ్ చేశారు. ఓటు ఓ గేమ్ చేంజర్ అని.. దానిపైనే మన భవితవ్యం ఆధాపడి ఉందని ప్రొఫెసర్ మురళీ దర్శన్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులు రాజ్యాంగం వర్సెస్ మనువాదంగా ఉన్నాయని సీనియర్ అడ్వకేట్ మురళీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వక్తలు లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు/ కూటములు తమ మ్యానిఫెస్టోల్లో ప్రకటిస్తున్న అంశాలు, వాగ్దానాలు.. దళిత, బహుజన వర్గాలపై వాటి ప్రభావంపై చర్చించారు. సమావేశంలో డాక్టర్ ఆరే పల్లి రాజేందర్, ప్రొఫెసర్లు గడ్డం మల్లేశం, సీహెచ్ శ్రీనివాస్, గాలి వినోద్‌కుమార్, రచయిత్రి గడ్డం ఝాన్సీ, చింతా భవానీప్రసాద్, మహేశ్‌రాజ్ పాల్గొన్నారు.

హైకోర్టులో కవిత బెయిల్ పిటిషన్

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఢిల్లీ మద్యం విధానంలో ఈడీ, సీబీఐలు కవితపై నమోదు చేసిన అభియోగాలు కుట్రపూరితం, తప్పుడు కేసులు అని ఆరోపించిన కవిత రౌస్ ఎవెన్యూ కోర్టులో బెయిల్ కోసం ప్రయత్నించిన విషయం తెల్సిందే. కింది కోర్టులో న్యాయం దక్కకపోవడంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ శుక్రవారం బెంచ్‌మీదకు వచ్చే అవకాశం ఉన్నది.

మంటలంటుకొని రైతు మృతి

- మక్కజొన్న కొయ్యలు కాల్చుతుండగా ప్రమాదం
- చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలో ఘటన

చెన్నారావుపేట, మే 9: మక్కజొన్న కొయ్యలు కాల్చుతుండగా మంటలంటుకొని రైతు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేటలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అల్లంనేని పాపారావు (65) తన వ్యవసాయ భూమిలో మక్కజొన్న కొయ్యలకు నిప్పుపెట్టాడు. అనుకోకుండా మంటలు వ్యాపించి పక్కనే ఉన్న మరో రైతుకు చెందిన ఆయిల్ పామ్ తోటకు వ్యాపించాయి. దీంతో మంటలను ఆర్పేందుకు వెళ్లిన పాపారావు ప్రమాదవశాత్తు అదే మంటల్లో చిక్కుకొని సజీవ దహనమయ్యాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించామని ఎస్సై అరుణ్‌కుమార్ తెలిపారు.

లోలోతుకు భూగర్భ జలాలు

- గత ఏప్రిల్‌తో పోల్చితే ఏకంగా 1.74మీటర్ల పడిపోయిన జల మట్టం
- భూగర్భ జల శాఖ నివేదికలో వెల్లడి

హైదరాబాద్, మే9 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు లోలోతుకు పడిపోయాయి. నిరుడు ఏప్రిల్‌తో పోల్చితే ఈ ఏడాది ఏప్రిల్‌లో దాదాపు 1.74 మీటర్ల లోతుకు జలాలు తగ్గిపోయాయి. ఈ మేరకు భూగర్భజలశాఖ తాజాగా విడుదల చేసిన నివేదికనే స్పష్టం చేస్తున్నది. నిరుడు ఏప్రిల్‌లో భూగర్భజలాల 8.77 మీటర్లు కాగా, ఈ ఏడాది ఏప్రిల్‌లో రాష్ట్ర సగటు భూగర్భజల మట్టం 10.51మీటర్లకు పడిపోయింది. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ నాటికి 891మి.మీ.వర్షపాతానికి గాను 930మిల్లిమీటర్ల వర్షపాతం నమోదయింది. అంటే మొత్తంగా 4శాతం వర్షపాతం అధికంగా నమోదయింది. అయినప్పటికీ నిరుడు ఇదే సమయంతో పోల్చినప్పుడు 1.74మీటర్ల మేర భూగర్భజలాలు ఇప్పటికే తగ్గిపోయాయి. రాష్ట్రవ్యాప్తంగా సగటు భూగర్భజలమట్టం మార్చి నెలలో 9.69మీటర్లు ఉండగా, ఏప్రిల్‌లో అది 10.51మీటర్లు నమోదు కాగా, నెలలోనే దాదాపు 0.82మీటర్ల మేరకు భూగర్భజల మట్టం తగ్గిపోయింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా కేవలం 3జిల్లాల్లోనే సగటు భూగర్భ జలమట్టం 0.15 మీటర్లు పెరగగా, మిగతా అన్ని జిల్లాల్లో భూగర్భజలమట్టం సగటును 0.28మీటర్ల లోతుకు పడిపోయింది. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 3.88మీటర్లు, నల్గొండ 3.76, జోగులాంబ గద్వాల జిల్లాలో 3.51మీటర్ల లోతుకు భూగర్భజలాలు పడిపోయాయి. సాధారణ వర్షపాతంతో పోల్చితే 25శాతం మేరకు అత్యధిక వర్షపాతం నమోదయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సైతం 3.59మీటర్ల మేరకు భూగర్భజలమట్టం పడిపోవడం గమనార్హం.

మా దర్యాప్తుకు తెలంగాణ కేసు అవరోధం

- కాంగ్రెస్ కార్యకర్తల కేసును ఢిల్లీకి బదిలీ చేయండి
- అమిత్‌షా ఫేక్ వీడియో కేసులో హైకోర్టును కోరిన ఢిల్లీ పోలీసులు
- ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరణ.. జూన్ 12కు కేసు వాయిదా

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఫేక్ వీడియోకు సంబంధించిన కేసులో కాంగ్రెస్ కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ పోలీసులు తెలంగాణ హైకోర్టులో అత్యవసర లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి గురువారం విచారణ జరిపారు. దిల్లీ పోలీసుల తరపు న్యాయవాది టీ సృజన్‌కుమార్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లను రద్దు చేస్తామని అమిత్‌షా చెప్పినట్టుగా రూపొందించిన ఫేక్‌వీడియో దేశమంతా వ్యాప్తి అయ్యిందని, దీనిపై దిల్లీ పోలీసులు నాగాలాండ్, జార్ఖండ్, యూపీ, ఎంపీ, రాజస్థాన్‌లోని పలువురికి నోటీసులు జారీచేశారని చెప్పారు. తెలంగాణలో కేసు దేశవ్యాప్త దర్యాప్తునకు అవరోధంగా మారిందని చెప్పారు. తెలంగాణలోని కేసును కూడా ఢిల్లీకి బదిలీ చేయాలని కోరారు. పిటిషనర్లకు చెందిన మొబైల్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌ల నుంచి వీడియో ట్విట్టర్, ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ అయినట్లుందని చెప్పారు. అందుకే వాళ్లకు నోటీసులు ఇవ్వాల్సివచ్చిందని తెలిపారు. పిటిషనర్లు ఢిల్లీ పోలీసుల దర్యాప్తునకు సహకరించడం లేదని, దీంతో ఢిల్లీ పటియాలా కోర్టు నుంచి మన్నె సతీశ్, పీ నవీన్, కోయ గీతలపై నాన్ బెయిలబుల్ వారంట్ ఉత్తర్వులు పొందామని చెప్పారు. ఈ విషయాలను గోప్యంగా ఉంచి పిటిషనర్లు తెలంగాణ హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు పొందారని, వాటిని రద్దు చేయాలని కోరారు. దీనిపై హైకోర్టు ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులను సవరించడానికి నిరాకరించింది. తదుపరి విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది.

టీపీసీసీకి ఎదురుదెబ్బ

కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం కార్యకర్తలపై ఢిల్లీలో నమోదైన ఎఫ్ఐఆర్‌లో దర్యాప్తు పేరుతో వారి వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌లో ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. ఇదే వ్యవహారంలో హైకోర్టు.. వారిపై కఠిన చర్యలు తీసుకోరాదని గతంలో ఉత్తర్వులు జారీ చేసిందని, అవి అమల్లో ఉండగా పిటిషన్ ఎలా వేస్తారని ప్రశ్నించింది. గతంలో మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ఈ పిటిషన్‌పై విచారణ అవసరంలేదని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

నాలుగు రోజులు మోస్తరు వానలు

- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- కొత్తగూడెంలో 6.2 సెం.మీ వాన
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్, మే 9 (నమస్తే తెలంగాణ): వచ్చే నాలుగు రోజులపాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఈ నెల 15 వరకు ఇదే విధమైన వాతావరణం నెలకొంటుందని ప్రత్యేక వాతావరణ బులెటిన్‌లో ప్రకటించింది. రాగల 24 గంటలకు ఏడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు హెచ్చరించింది. మరో పది జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షంతో రాష్ట్రంలో స్వల్పంగా ఉష్ణోగ్రతలు తగ్గాయి. గురువారం ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వగా, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ప్రజలు ఎండ, ఉక్కపోత నుంచి కాస్త ఊరట పొందుతున్నారు.

హైదరాబాద్‌లో మోస్తరు వానలు

మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా హైదరాబాద్ వాతావరణ కేంద్రం.. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు పరిసర జిల్లాలకు ప్రత్యేక వెదర్ బులెటిన్ విడుదల చేసింది. రాగల 24 గంటలపాటు సాధారణంగా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఉరుములు, మెరుపులతో జల్లులు కురిసే అవకాశాలు ఉన్నట్టు ప్రకటించింది. ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 37 డిగ్రీలు, కనిష్ఠంగా 24డిగ్రీలు, గాలి వేగం గంటకు 10 నుంచి 40 కిలోమీటర్ల వరకు వీచే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది.

నేటి నుంచి సోమవారం వరకు వానలు

శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్లు వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీచేసింది. శనివారం వరంగల్, హనుమకొండ, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో, ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాలపాటు కొత్తగూడెం, ఖమ్మం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వివరించింది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో గడిచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం

జిల్లా	ప్రాంతం	వర్షపాతం (సెం.మీ)
భద్రాద్రి-కొత్తగూడెం	బూర్గంపాడు	6.2
జగిత్యాల	గోవిందారం	4.53
భద్రాద్రి-కొత్తగూడెం	నీతారాంపట్నం	4.45
నాగర్‌కర్నూల్	అమ్రాబాద్	2.65
కుమ్రంభీం	జిన్నెదారి	2.35
నిజామాబాద్	మదన్‌పల్లి	1.68
రాజన్న సిరిసిల్ల	మనాల్	1.50
హైదరాబాద్	సుల్తాన్‌నగర్	1.15

నేడే బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.15,2.30,6.15,9.30
First Air Conditioned Theatre with Dolby Atmos in Hyderabad (Single Screen)
రాజధాని 70 - బిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.45,7.35,11.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.05,8.05,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,1.55,7.45,10.40
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.20,2.15,5.10,8.05,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,1.55,7.45,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.35,2.00,7.50,10.45
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.50,1.45,7.35,10.30
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 11.10,7.55,10.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.10,2.05,8.05,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.05,7.55,10.50
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 12.45,3.40,6.35,9.30
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,1.50,7.30,10.20
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 11.00,5.10,8.00,10.50
Cinepolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 11.30,5.10,8.00,10.50
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,2.50,8.30,11.20
Cinepolis సుధ ఎ/సి - శాలిబండ 12.00,5.10,8.10,10.55
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,2.00,7.30,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,1.55,4.50,7.40,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.20,7.15,10.10
INOX సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.40,1.30,7.35,10.30
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,4.50,7.45,10.40
మీరజ్ సినిమాస్ - బిలిసుఖ్‌నగర్ 11.10,5.00,10.40PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.20,2.10,7.50,10.40
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.20,2.10,7.50,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.10,4.50,7.50,10.40
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.10,4.50,7.50,10.40
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.15,4.15,7.15,10.15
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.50,4.25,7.45,10.45
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.30,4.40,10.00PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 1.30,7.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.30,5.00,8.00,10.00
ఎఎఎ - అమీర్‌పేట్ 10.55,4.25,7.35,10.15
ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,7.25,10.20
టివోలి - సికింద్రాబాద్ 11.15,4.50,7.40,10.30
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 2.00,7.45PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.50,7.30,10.35PM
శివసంపత్ - బిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.45,7.40,10.45PM
రాధిక - క్రాస్ 1.30,10.35PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.35,3.15,8.35,11.05
జెపి ఎ/సి - చందానగర్ 10.40,4.30,7.20,10.35
షా - చింతల్ 9.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,4.30,10.35PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.35,7.30,10.40
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.45,7.45,10.45

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.45,9.45
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.15,6.00,9.15
కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 2.30,9.45
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 2.00,9.00
SVC శివశక్తి - కాప్రా 11.30,2.30,6.30,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 2.30,9.30
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30,9.30
తాట్కాలి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 2.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 2.15,9.15
VLS శ్రీదేవి - చిలకలగూడ 2.30,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 2.25,9.15
సర్తకి 70 ఎ/సి - అల్వాల్ 2.30,9.30
రంగ - జీడిమెట్ల 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 2.15,9.00
ముక్తా ఎ2 సెన్సేషన్ - ఖైరతాబాద్ 2.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 2.00,9.00

వరంగల్ జిల్లా
రాధిక 70 ఎ/సి - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
పివిఆర్ యస్2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
భవాని 70 ఎ/సి - కాజీపేట్
లక్ష్మి - మహబూబాబాద్
ఫర్హ కకామండిర్ ఎ/సి - జనగాం
ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్
కాకతీయ 70 ఎ/సి - పరకాల
శాంతి 70 ఎ/సి - మరిపెడ
జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
ఖమ్మం జిల్లా
శ్రీతిరుమల 70 ఎ/సి - ఖమ్మం
SVC పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
పత్మభాస్కర్ ఎ/సి - మణుగూర్
కకాంజలి 70 ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
వాసవి 70 ఎ/సి - వైరా
కరీంనగర్ జిల్లా
వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్
హ్యాలతోక ఎ/సి - గోదావరిఖని
శ్రీనివాస 70 ఎ/సి - జగిత్యాల
ఏషియన్ సాయికృష్ణ - మెట్‌పల్లి
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
కిన్నెర 70 ఎంఎం ఎ/సి - కోరుట్ల
వికెఎం 70 ఎ/సి - హుస్నాబాద్
నిజామాబాద్ జిల్లా
SVC విజయ - నిజామాబాద్
పివిఆర్ జీవన్ ఎ/సి - నిజామాబాద్
గీతా ఉపాధ్యాయ్ - నిజామాబాద్
వెంకటేశ్వర - బాన్సువాడ
ఏషియన్ప్రియా ఢిల్క్ - కామారెడ్డి
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
మహబూబాబాద్ జిల్లా
శ్రీకృష్ణ ఎ/సి - మహబూబ్‌నగర్
ఎఎంఆర్ వెంకటాద్రి - మహబూబ్‌నగర్
సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్
SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్
వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి
పార్థసారథి - కల్వకుర్తి
రవి 70 ఎ/సి - నాగర్‌కర్నూల్
వెంకటేశ్వర ఎ/సి - అచంపేట్
శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
వినయాంబ ఎ/సి - ముక్తిపాడు
నల్గొండ జిల్లా
పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ
విట్రోప్ మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ
వెంకటేశ్వర 70 ఎ/సి - కోదాడ
విష్ణురామ్ 70 ఎ/సి - కోదాడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
అంబిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
ఆదిలాబాద్ జిల్లా
ఏషియన్ నటరాజ్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
SVC జెమిని - మంచిర్యాల
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - భైంసా
మహాపంచ ఎ/సి - లక్సెట్టిపేట్
మెదక్ జిల్లా
ఏషియన్ సాయిదత్త 70 - మెదక్
నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి
ఏషియన్ మహేశ్వరి - జహీరాబాద్
వెంకటేశ్వర 70 ఎ/సి - సిద్దిపేట్
మహేశ్వరి ఎ/సి - సదాశివపేట్
తిరుమల 70 ఎ/సి - గజ్వేల్
రంగారెడ్డి జిల్లా
SVC తిరుమల - తాండూర్
ఏషియన్ శైలజ - వికారాబాద్
వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ల
రాయచూర్
పూర్ణిమ ఎ/సి - రాయచూర్
మీరజ్ ఎ/సి - రాయచూర్
చంద్రహాస్ ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సింధ్దనూర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ 5.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM
PVR నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 2.00PM
PVR గలేరియా ఎ/సి - పంజాగుట్ట 10.50PM
PVR పివిఆర్ ఎ/సి - ఎర్రమంజిల్ 10.25PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ 10.55PM
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 5.00PM
PVR ఐకాన్ ఎ